ఆందోళనల మధ్య 'ప్రజాపాలన'

- ఒక్కసారిగా తరలివచ్చిన జనం
- సరిపడా లేని దరఖాస్తు ఫారాలు
- మౌలిక సౌకర్యాలు లేక ప్రజల ఇక్కట్లు

వరంగల్‌చౌరస్తా/కరీమాబాద్/రాయపర్తి(వర్ధన్నపేట)/నెక్కొండ/ఖానాపురం/కాశీబుగ్గ/నల్లబెల్లి/కాశీబుగ్గ/పర్వతగిరి/ఐనవోలు/మడికొండ/గిర్మాజిపేట, డిసెంబర్ 28: వరంగల్ జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం ఆందోళనల మధ్య గురువారం ప్రారంభమైంది. వరంగల్ 27వ డివిజన్ స్టేషన్‌రోడ్‌లోని బాపూజీ విజ్ఞాన కేంద్రం, 36వ డివిజన్‌లోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దరఖాస్తు ఫారాలు సరిపడా లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. గంటల కొద్దీ వేచి ఉన్నా అధికారులు స్పందించకపోవడంతో మహిళలు ఆందోళనకు దిగారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను నిలదీశారు. ఉన్నతాధికారులు రూపొందించిన ప్రణాళికలో మొదటి రోజు ప్రారంభమయ్యే నాలుగు కేంద్రాల్లో 27, 36 డివిజన్ లేకపోయినా అధికారులు కేంద్రాలను తెరవడంతో ప్రజలు ఒక్కసారిగా తరలివచ్చారు. అధికారుల అంచనాకు మించి దరఖాస్తుల కోసం ప్రజలు ఎగబడడంతో అధికారులు చేతులెత్తేశారు. దీంతో క్యూలో ఉన్న మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే, కరీమాబాద్ ప్రాంతంలో దరఖాస్తులు తీసుకునేందుకు ప్రజలు ఎగబడి ఒకరినొకరు నెట్టుకున్నారు. అధికారులు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడ్డారు. దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో వెనుదిరిగారు. కార్పొరేటర్లు పల్లం పద్మ, సిద్దం రాజు, పోశాల పద్మ, గుండు చందన, అరుణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. వరంగల్ ఆర్డీవో వాసుచంద్ర మండలస్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ పాల్గొన్నారు. అలాగే, నెక్కొండ మండలంలోని పలు తండాల్లో దరఖాస్తులు స్వీకరించారు. నోడల్ అధికారి ఉషాదయాళ్ పర్యవేక్షించారు. ఖానాపురం మండలంలోని పలు తండాల్లో గ్రామసభలు నిర్వహించారు. భద్రుతండాలో ఆర్డీవో కృష్ణవేణి దరఖాస్తులు స్వీకరించారు. వరంగల్ 3వ డివిజన్ పైడిపల్లిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అయితే, సరిపడా ఫారాలు ఇవ్వకపోవడంతో ప్రజలు అసహనానికి గురయ్యారు. కొందరు జిరాక్స్ తీసుకొని అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జన్ను షీభారాణి-అనిల్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఈఈ శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ పాల్గొన్నారు. నల్లబెల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలకు సరిపడా దరఖాస్తులు అందించకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీత, నోడల్ అధికారులు రాజేశ్, విజయ్‌కుమార్, కూచన ప్రకాశ్ పాల్గొన్నారు. కాశీబుగ్గ 18వ డివిజన్ ప్రతాప్‌నగర్ అంబేద్కర్ భవనం, 19వ డివిజన్ వీకర్స్ సెక్షన్ మహిళా కమ్యూనిటీ హాల్, 20వ డివిజన్ బీఎన్ రావు కాలనీ అంబేద్కర్ భవనం, 21, 22, ఇన్నర్‌వీల్ కమ్యూనిటీ హాల్, 12, 13వ డివిజన్‌లో కార్పొరేషన్ అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నరేంద్రకుమార్, వస్కుల బాబు, ఓని స్వర్ణలత, బస్వరాజ్ కుమార్, సురేశ్‌జోషి పాల్గొన్నారు. కాగా, సరిపడా దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. చాలాచోట్ల ప్రజలు పడిగాపులు కాచారు. 19, 20వ డివిజన్‌లో ప్రజలు నిరాశతో వెనుదిరిగారు. పర్వతగిరి మండలంలోని నారాయణపురం, శ్రీనగర్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి, డీసీవో సంజీవరెడ్డి సందర్శించారు. ఐనవోలు మండలంలో మొదటి రోజు లింగామోరిగూడెం, రాంనగర్‌లో గ్రామసభలు నిర్వహించారు. లింగమోరిగూడెంలో 124, రాంనగర్‌లో 151 దరఖాస్తులు స్వీకరించారు. కాగా, ఐనవోలులో గ్రామసభను 30న ఖరారు చేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆయా శాఖల గ్రామస్థాయి సిబ్బంది ఫారాలను జీపీ అధికారులు ఇచ్చిన జాబితా ప్రకారం పంపిణీ చేస్తున్నారు. అయితే, ఈ లిస్టులో 'ఐనవోలు మల్లికార్జునస్వామి' పేరు కూడా ఉండడంతో గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. మడికొండలో 44వ డివిజన్‌లో 268, 45వ డివిజన్‌లో 246, 46వ డివిజన్‌లో 283, 63వ డివిజన్‌లో 320, 64వ డివిజన్‌లో 187 దరఖాస్తులను ప్రజల నుంచి అధికారులు స్వీకరించారు. గిర్మాజిపేటలో కార్పొరేటర్లు గందె కల్పన, ముష్కమల్ల అరుణ, బస్వరాజు శిరీష వరంగల్ 28, 33, 25వ డివిజన్లలో వేర్వేరుగా దరఖాస్తులు స్వీకరించారు.

వరంగల్‌లో దరఖాస్తు ఫారాల కోసం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులను నిలదీస్తున్న మహిళలు

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

గీసుగొండ, డిసెంబర్ 28 : మండలంలోని కోనాయిమాకుల, గంగదేవిపల్లి, ఊకల్, నందనాయక్‌తండాల్లో దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. గంగదేవిపల్లి, నందనాయక్‌తండా గ్రామ సభలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పరిశీలించి మాట్లాడుతూ.. అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో సంపత్‌రావు, ఎంపీపీ భీమగాని సౌజన్య, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో వీరేశం పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు

పరకాల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు. పట్టణంలోని 1వ వార్డులోని సీఎస్ పాఠశాలలో దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరునహరి శేషాంజన్ స్వామి, కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే పట్టణంలో 22 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

కేంద్రాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్..

కమలాపూర్/ఆత్మకూరు/సంగెం/నడికూడ : మండలంలో గూనిపర్తి గ్రామ ప్రజాపాలన కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా పరిశీలించారు. గూనిపర్తి, మాధన్నపేట, నేరెళ్ల, లక్ష్మీపూర్ గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. తహసీల్దార్ మాధవి, ఎంపీడీవో బాబు పాల్గొన్నారు. ఆత్మకూరు మండలంలో లింగమడుగుపల్లి, కొత్తగట్టు గ్రామాల్లో జరిగిన గ్రామ సభలకు నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాంరెడ్డి దరఖాస్తులను స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారి రాజేందర్, తహసీల్దార్ సురేశ్‌కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సీఐ రవిరాజు పాల్గొన్నారు. సంగెం మండలంలోని కృష్ణానగర్, పోచమ్మతండా, గొల్లపల్లి గ్రామాల్లో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో రవీందర్ గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రవీందర్, ఏసీపీ సతీశ్‌బాబు, సీఐ శ్రీనివాస్, ఎస్సై భరత్ పాల్గొన్నారు. నడికూడ మండలంలోని నర్సక్కపల్లి, నార్లాపూర్, కౌకొండ గ్రామాల్లో దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారి వెంకటనారాయణ, బీసీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రాంరెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీపీ మచ్చ అనసూర్య, ఎంపీవో అఫ్జల్ పాల్గొన్నారు.

'ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి'

న్యూశాయంపేట/ధర్మసాగర్/భీమదేవరపల్లి : గ్రేటర్ 31వ డివిజన్ న్యూశాయంపేట జీపీ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని కార్పొరేటర్ మామిండ్ల రాజు ప్రారంభించారు. ఉదయం 8గంటలకే ఉత్సాహంగా దరఖాస్తు ఫారాల కోసం వచ్చిన స్థానికులకు నిరాశే మిగిలింది. మధ్యాహ్నం తర్వాత ఫారాలు వస్తాయని చెప్పడంతో నిరాశగా వెనుదిరిగారు. 49వ డివిజన్‌లోని ప్రజాపాలన కౌంటర్‌ను వేరే డివిజన్‌లో ఏర్పాటు చేయడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారని కార్పొరేటర్ ఏనుగుల మానస తెలిపారు. ధర్మసాగర్ మండలంలోని రాయగూడెం, కాశగూడెం, కేశవనగర్, నర్సింగరావుపల్లెలో ప్రజా పాలన గ్రామ సభలను తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో జవహర్‌రెడ్డి నిర్వహించారు. కాగా, రాయగూడెం, నర్సింగరావుపల్లె గ్రామ సభలను ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా సందర్శించారు. లబ్దిదారుల కోసం ఏర్పాటు చేసిన కౌంటర్ల తీరును ఆమె పరిశీలించారు. లబ్ధిదారులకు కల్పించిన సౌకర్యాలపై తహసీల్దార్, ఎంపీడీవోను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్‌లు రాజమణి, మునిగాల శోభ, చిర్ర రజిత, ఇహీమామ్‌బీ పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలంలోని బొల్లోనిపల్లి, గొల్లపల్లి, చంటయ్యపల్లి, రామ్‌నగర్ గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ అట్టహాసంగా ప్రారంభమైంది. గొల్లపల్లి గ్రామంలోని దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా పరిశీలించారు. ఏర్పాట్లపై హుస్నాబాద్ నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీనివాస కుమార్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత, జడ్పీటీసీ వంగ రవి, తాసీల్దార్ వెంకటభాస్కర్, ఎంపీడీవో భాస్కర్, ఎంపీవో నాగరాజు పాల్గొన్నారు.

'అర్హులందరికీ పథకాలు అందిస్తాం'

హసన్‌పర్తి, డిసెంబర్ 28: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని, ఎవరూ అధైర్య పడొద్దని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ప్రజాపాలనలో భాగంగా మండలంలోని మడిపల్లి, మల్లారెడ్డిపల్లి, కొత్తపల్లి, గ్రేటర్ వరంగల్ ఒకటో డివిజన్‌లోని పలివేల్పుల, 2వ డివిజన్ గుండ్లసింగారం, 55 డివిజన్ భీమారం, 65 డివిజన్ దేవన్నపేట, 66 డివిజన్ హసన్‌పర్తిలో గురువారం ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు సీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీడీవో రామకృష్ణ, ఈఈ శంకరయ్య, కార్పొరేటర్లు వరంగంటి అరుణకుమారి, నునావత్ రవినాయక్, జక్కుల రజితా వెంకటేశ్వర్లు, దివ్యారాణీ రాజునాయక్,శివకుమార్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి/ఎల్కతుర్తి : అర్హులందరికీ న్యాయం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని జయరాంతండా(ఎస్)లో దరఖాస్తులు స్వీకరించారు. అలాగే పలు తండాల్లో గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్, మండల ప్రత్యేకాధికారి నరేశ్‌కుమార్, తహసీల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్‌నాయక్, ఎంపీవో రామ్మోహన్, ఏపీఎం కిరణ్‌కుమార్, సర్పంచ్ బానోత్ పద్మ పాల్గొన్నారు. ఎల్కతుర్తి మండలంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆరెపల్లి, శాంతినగర్ గ్రామాల్లో గురువారం మొదలైంది. ఆరెపల్లిలో తహసీల్దార్ జగత్ సింగ్, శాంతినగర్‌లో ఎంపీడీవో సునీత దరఖాస్తులను స్వీకరించారు. రెండు గ్రామాలను డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఎంపీపీ స్వప్న, మండల ప్రత్యేకాధికారి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాలను మెరుగుపర్చాలి

సంగెం, డిసెంబర్ 28 : విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచేందుకే ప్రవేశపెట్టిన ఉన్నతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డీఈవో వాసంతి అన్నారు. సంగెం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఎఫ్ఎల్ఎన్ ఉన్నతి సమీక్ష నర్సింహాచార్యులు అధ్యక్షతన జరిగింది. ఏఎంవో సారయ్య, ఎంఈవో విజయ్‌కుమార్, సీఆర్‌పీలు రాజు, శ్రీధర్, శంకర్, సారయ్య, సరిత, మల్లేశం పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

కాజీపేట, డిసెంబర్ 28 : కాజీపేటలో గురువారం 30.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఆటో స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తి బ్యాగులను తనిఖీ చేయగా గంజాయి బయట పడిందన్నారు. ఒడిశా రాష్ట్రం, గులాబా గ్రామానికి చెందిన బికరం నాయక్ (21)పై కేసు నమోదు చేసి శుక్రవారం కోర్టులో హాజరు పరిచినట్లు వివరించారు.

'భూకబ్జాదారుల నుంచి కాపాడండి'

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 28 : భూ కబ్జాదారుల నుంచి తనను, తన కుటుంబాన్ని కాపాడాలని కోరుతూ భద్రకాళీ ఆర్చి నుంచి సీపీ ఆఫీస్ వరకు బాధితుడు గట్ల సురేందర్ అర్ధనగ్న ప్రదర్శన చేశాడు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం పోనకల్లు గ్రామానికి చెందిన సురేందర్‌కు వారసత్వంగా వచ్చిన 5.30 గుంటల ఆస్తిని కొందరు కబ్జా చేశారని గతంలో పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. వారిపై నామమాత్రంగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారని బాధితుడు ఆరోపించాడు. భూమి వద్దకు వస్తే చంపుతామని, వారితో ప్రాణభయం ఉందని, కాపాడాలని బాధితుడు వేడుకున్నాడు.

పేదలందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే రేవూరి

దామెర, డిసెంబర్ 28 : సంక్షేమ పథకాలు పేదలందరికీ ఇస్తామని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం తక్కళ్లపహాడ్‌లో సర్పంచ్ రాజేందర్ అధ్యక్షతన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం గృహలక్ష్మీ పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలకు ప్రొసీడింగ్స్ ఇచ్చారని, వారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే రూ.5లక్షలను ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కింద మంజూరు చేస్తామని తెలిపారు. ఎంపీపీ శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, నియోజకవర్గ ప్రత్యేకాధికారి రాంరెడ్డి, ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే తక్కళ్లపహాడ్‌లో రూ.61 లక్షల నిధులతో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్‌ను ప్రారంభించారు.

దామెర : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

ఎస్సార్‌లో అధ్యాపకులకు శిక్షణ

హసన్‌పర్తి, డిసెంబర్ 28: అనంతసాగర్‌లోని ఎస్సార్ యూనివర్సిటీ అధ్యాపకులకు రెండు రోజుల గిట్ హబ్ కోడ్ స్పేస్ శిక్షణ సదస్సును గురువారం ప్రారంభించినట్లు ఎస్సార్ యూనివర్సిటీ వీసీ దీపక్‌గార్గ్ తెలిపారు. ముఖ్య అతిథిగా జిజ్ఞాస దలాల్ హాజరై మాట్లాడుతూ అధ్యాపకులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సదస్సులో కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ సురేశ్, డాక్టర్ శశికళ, అసిస్టెంట్ ప్రొఫెసర్ నీలిమా సురేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు. అలాగే, ఎస్సార్ యూనివర్సిటీ ఎల్‌సీపీఎల్ క్షత్రియ శ్రుజన్‌సింగ్(ఎన్‌సీసీ బెటాలియన్) వరంగల్ నుంచి న్యూఢిల్లీలో జరుగనున్న గణతంత్ర దినోత్సవ శిబిరం-2024కు ఎంపిక కావడం గర్వంగా ఉందని వీసీ అన్నారు. అనంతరం వీసీ, రిజిస్ట్రార్ అర్చనరెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ రాజేశ్వర్‌రావు, ట్రైనర్ హరిబాబు శ్రుజన్‌సింగ్‌ను అభినందించారు.

అభయహస్తం దరఖాస్తుల కొరత

- భారీగా తరలి వచ్చిన ప్రజలు
- రేషన్ కార్డులేని దరఖాస్తుల నిరాకరణ

హనుమకొండ, డిసెంబర్ 28 : ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైంది. వరంగల్ పశ్చిమ నియోజక వర్గం పరిధిలోని అన్ని డివిజన్లలో దరఖాస్తులు సమర్పించేందుకు భారీ సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. దీంతో గంటలోపే దరఖాస్తులు అయిపోయాయని సిబ్బంది చెప్పారు. ప్రజలు ఒత్తిడి చేయడంతో మరికొన్ని దరఖాస్తులు తెప్పించారు. 30వ డివిజన్ శ్రీనివాసనగర్, 51వ డివిజన్ వాటర్ ట్యాంకు వద్ద ఏర్పాటు చేసిన సెంటర్ల వద్ద ఈ దరఖాస్తుల కొరత సమస్య ఉత్పన్నం అయింది. దరఖాస్తులను నింపే విషయంలో సిబ్బందిని అడిగితే మీకు తెల్సింది నింపండి అంటూ సిబ్బంది విసుక్కుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డు లేకున్నా ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం చెప్పినా కొన్ని సెంటర్ల వద్ద సిబ్బంది నిరాకరించారని, సెంటర్ల వద్ద సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్త చేశారు. కాగా, దరఖాస్తులకు రేషన్‌కార్డు, ఆధార్ కార్డులను తప్పకుండా జత చేయాల్సి ఉండటంతో జిరాక్స్ సెంటర్లు, మీ సేవ కేంద్రాలు ప్రజలతో కిటకిటలాడుతున్నాయి. అయితే జిరాక్స్ సెంటర్ల నిర్వాహకులు పెద్ద మొత్తంలో డబ్బులు వసులు చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

దరఖాస్తుల సమర్పణపై ఆందోళన వద్దు

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

వరంగల్ : ప్రభుత్వ పథకాల దరఖాస్తుల సమర్పణ విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. అభయహస్తం ఆరు గ్యారెంటీల కోసం ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తు సమర్పించాలన్నారు. దరఖాస్తుల పంపిణీలో ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండడం కోసం బ్లాక్ అండ్ వైట్ జిరాక్స్ ఫాంలను సైతం ఆమోదిస్తామన్నారు. గ్రేటర్ పరిధిలోని 66 కేంద్రాల్లో దరఖాస్తులను అందజేయవచ్చన్నారు. రేషన్‌కార్డు ప్రామాణికం కాదని, రేషన్ కార్డు లేని వారు ఆధార్ కార్డు ఆధారంగా దరఖాస్తు సమర్పించవచ్చనని పేర్కొన్నారు. అలాగే, 11వ డివిజన్‌లోని కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో, 27వ డివిజన్ గిర్మాజీపేట పరిధిలోని బాపూజీ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కమిషనర్ షేక్ రిజ్వార్ భాషా పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ విజయలక్ష్మి, సురేందర్, డీఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు జెండాలో దరఖాస్తు ఫారాల కోసం భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు

ట్రిబ్యునల్ బెంచ్ సీనియర్ సిటిజన్స్‌కు వరం

హనుమకొండ, డిసెంబర్ 28 : సీనియర్ సిటిజన్స్‌కు ట్రిబ్యునల్ బెంచ్ వరమని సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ నక్కలగుట్టలో సీనియర్ సిటిజన్ ఫోరం హనుమకొండ అధ్యక్షుడు చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. కార్యక్రమంలో దేవాచారి, ప్రొఫెసర్ విజయలక్ష్మి, సిరాజుద్దీన్, సరళ, గోపాల్‌రావు, శ్రీనివాసరావు, సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.

జంతు వధశాలల వేలం

వరంగల్, డిసెంబర్ 28 : గ్రేటర్‌లోని మూడు జంతు వధశాలల వేలం నిర్వహణ పూర్తయ్యినట్లు గ్రేటర్ అదనపు కమిషనర్ రషీద్ తెలిపారు. సంవత్సర కాలానికి నిర్వహించిన వేలాన్ని ఆయన పర్యవేక్షించారు. సీఎంహెచ్‌వో రాజేవ్, వెటర్నరీ అధికారి గోపాల్‌రావు, సూపరింటెండెంట్ దేవేందర్ పాల్గొన్నారు.

రూ.20 లక్షల ప్రమాద బీమా

చెక్కు పంపిణీ

కమలాపూర్, డిసెంబర్ 28 : మండలంలోని వంగపల్లి గ్రామానికి చెందిన చీర సురేశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కును తెలంగాణ గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ రమేశ్ మృతుడి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. సురేశ్ మర్రిపెల్లిగూడెం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రూ.1000తో క్రాప్ లోన్ ఇన్సూరెన్స్ చేయించుకున్నాడు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబానికి బీమా చెక్కు ఇచ్చారు. కార్యక్రమంలో కరీంనగర్ రీజినల్ మేనేజర్ ప్రభుదాస్, సీనియర్ మేనేజర్ సాయికృష్ణ, మేనేజర్ నర్సింహారావు పాల్గొన్నారు.

ప్రజలు.. పరేషాన్..

- ఏర్పాట్లలో అధికారుల వైఫల్యం
- గంటలకొద్దీ పడిగాపులు

హనుమకొండ సిటీ, డిసెంబర్ 28 : ప్రజా పాలనలో ప్రజలు తమ సమస్యలపై అర్జీ పెట్టేందుకు పోయి పరేషాన్‌లో పడ్డారు. గంటల కొద్ది పడిగాపులు కాసి, దరఖాస్తు ఫారాలు లేక వెనుదిరిగి వెళ్లారు. 4వ డివిజన్ యాదవనగర్ కమిటీ హాల్లో దరఖాస్తుల స్వీకరిస్తున్నారని చెప్పి అకస్మాత్తుగా పెద్దమ్మగడ్డ కమ్యూనిటీ హాల్‌కు కార్యక్రమాన్ని తరలించడంతో ప్రజలు గందరగోళానికి గురయ్యారు.

దోపిడీ చేస్తే మిల్లులు సీజ్ చేస్తాం..

- త్వరలో 108 అంబులెన్స్ ఏర్పాటు
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

శాయంపేట, డిసెంబర్ 28 : ధాన్యం మిల్లర్లు దోపిడీకి పాల్పడితే మిల్లులను సీజ్ చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. శాయంపేటలోని జీపీలో ప్రజాపాలన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు ఒక్క కిలో కట్ చేసినా మిల్లును సీజ్ చేస్తానన్నారు. శాయంపేటలో 108 అంబులెన్స్ లేదని త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి బుధవారం క్యాంపు ఆఫీసులో సమస్యలపై దరఖాస్తులు తీసుకుంటానన్నారు.

గ్రామసభల్లో ప్రశ్నలే.. ప్రశ్నలు!

ప్రజాపాలన గ్రామసభల్లో ప్రశ్నల వర్షం కురిసింది. దీంతో సమాధానాలు చెప్పలేక అధికారులు అసహనానికి గురయ్యారు. అప్పయ్యపల్లి, హుస్సేన్‌పల్లి, ఆరెపల్లి, నర్సింహులపల్లి గ్రామాల్లో గురువారం జరిగిన గ్రామసభలకు మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, తహసీల్దార్ సుభాషిణి, ఎంపీవో రంజిత్‌కుమార్ హాజరయ్యారు. దరఖాస్తులో కొత్త రేషన్‌కార్డు లేని వారికి ఆప్షన్ లేదని పెద్ద సంఖ్యలో ప్రజలు అధికారులను ప్రశ్నించడంతో చివరికి తెల్ల కాగితంపై రేషన్‌కార్డు కోసం దరఖాస్తు పెట్టుకోవాలని ప్రత్యేక అధికారి సూచించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింటు అయిన కొండూరు ఓంకారేశ్వర్, తండ్రి: కీ.శే. శేషయ్య లింగము, నెం. 16-3-318, కె.బి.ఆర్ (KBR) రెసిడెన్సి-507, కరీంబాద్, రైల్వేగేటు వరంగల్ వారికి సంబంధించిన ఒరిజినల్ విడుదల దస్తావేజు నెం. 5007/2016, తేది: 19-10-2016, సబ్-రిజిస్ట్రారు, కాప్రా, హైద్రాబాద్ ఇట్టి దస్తావేజు తేది: 21-12-2023 రోజున కరీంబాద్ నుండి ద్విచక్ర వాహనంపై వరంగల్ చౌరస్తా నందు ఉన్న గణేష్ జ్యూవెలర్స్‌కి ప్రయాణిస్తున్న క్రమంలో దస్తావేజు మరియు ఇతరత్రా ఆధార్‌కార్డ్ మరియు పాన్‌కార్డు పోయినవి. ఇట్టి దస్తావేజు పోయిన వెంటనే ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ నందు ఫిర్యాదు చేయనైనది.

నా మనవి ఏమనగా పైన పేర్కొన్న దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల క్రింద పెర్కొన్న చిరునామాకు (7) ఏడు రోజులలో అందించగలరు. ఒకవేళ ఎవరైనా అట్టి దస్తావేజులపై లావాదేవీలు జరిపిన చెల్లనేరవు, మరియు అట్టి లావాదేవీలు జరిపిన వారిపై చట్టపరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోబడును. మరియు వారే బాధ్యులు కాగలరు.

తేది: 28-12-2023,

సం./- **కుక్కడపు శ్రీనాథ్, వి.రాజా కరుణాకర్‌రావు, వేల్పుల ప్రకాశ్, కుక్కడపు సత్యనాథ్,**

న్యాయవాదులు, ఇ.నెం. 8-9-131, జి.పి.యన్. రోడ్, వరంగల్. సెల్: 9849494404.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **CHERALA VASAVI** (New Name), previously called **VALUSA VASAVI, W/o. ANIL KUMAR** (Old Name), and R/o. H.No. 16-4-840/C, Shivanagar, Warangal City and District, -506002, T.S., India. and solemnly declare. both are same.

WANTED

jobs Apply Now!

★Wanted Experienced Lab-Technician, Pharmacist, PRO & Superwiser to Work at SRI SRI CARDIAC CENTER, Hanumakonda, Contact: 9966653521, 8639082085.

NTW-5682

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవ